క్లుప్తంగా

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న నాయకులు

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకుడు గుంటోజు మధు కుటుంబానికి శనివారం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో లక్ష రూపాయల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రనాయకుడు పున్న రమేష్, మాజీఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్‌గౌడ్, మాజీసర్పంచ్ తాళ్లపల్లి సత్తిరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు అయిటిపాముల పెద్దులు, నిమ్మల మధు, దొమ్మాటి లింగారెడ్డి పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక

ఆలేరురూరల్ : టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆలేరు మండల కమిటీని శనివారం స్థానికంగా నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఖుర్షిద్ పాషా, ఉపాధ్యక్షుడిగా పోతుగంటి సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శులుగా ముల్లెక్కల రవికుమార్, కొరుటూరి ఉపేందర్, సహాయ కార్యదర్శిగా జూకంటి బాబులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, సభ్యులు మాధవరెడ్డి, తోట మల్లయ్య, మల్లేష్, విశ్వనాథ్, శ్రీనివాస్, ఉస్మాన్, శంకర్, జహంగీర్, మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్ అధ్యక్షుడిగా ఉస్మాన్

మోటకొండూర్: టీయూడబ్ల్యూజే మోటకొండూర్ మండల కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎస్కే ఉస్మాన్, ఉపాధ్యక్షుడిగా చామల మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా లోడె చంద్రశేఖర్ గౌడ్, కోశాధికారిగా వంగపల్లి మొగులయ్య, సహాయ కార్యదర్శిగా బొజ్జ రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు యూనియన్ జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, ప్రధాన కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్ ప్రకటించారు.

అంగన్‌వాడీల్లో గ్రోత్ మేళా

భూదాన్‌పోచంపల్లి : మండల వ్యాప్తంగా ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం గ్రోత్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాలలోపు పిల్లల బరువును తూచి, ఎత్తును కొలిచారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పద్మ, శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్లు జంగమ్మ, శోభ, పారిజాత, రుక్మిణి, మహేశ్వరీ, పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని మంత్రికి వినతి



వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే సామేల్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో గ్రామ పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ ఎమ్మెల్యే మందుల సామేల్ శనివారం హైదరాబాద్‌లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. వివిధ ప్రతిపాదనలకు నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

నగదు ప్రోత్సాహకాలు అందజేత

రామన్నపేట : రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో 9.5జీపీఏ సాధించిన చెన్నగోని శ్రీకీర్తి, నర్రా మణితేజలకు పాఠశాల పూర్వవిద్యార్థులు కొత్తపల్లి ఎస్తేర్‌రాణి, గడ్డం పరిమళ జోసెఫ్‌లు శనివారం నగదు పురస్కారంతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు. పాఠశాలకు బీరువాను బహూకరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గవ్వ జ్యోతి, హెల్పింగ్ స్టోన్ మినిస్ట్రీస్ ఉపాధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహంకుమార్ పాల్గొన్నారు.

రేషన్ కార్డులు ఇవ్వాలి

ఆలేరురూరల్ : అర్హులకు రేషన్ కార్డులు అందజేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ కోరారు. శనివారం ఆలేరులో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొడ్డు ఆంజనేయులు, స్వామి, వాసుదేవ్, ఆండాలు, భాగ్య, మంజుల, కనకమ్మ, రవి పాల్గొన్నారు.

భూములను కాపాడాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధి ఇంద్రియాల గ్రామంలోని శ్రీరాజగోపాల స్వామి దేవస్థానానికి చెందిన (దేవుని మాన్యం) భూములను కాపాడాలని కోరుతూ గ్రామస్తులు శనివారం కలెక్టర్ కార్యాలయంతో పాటు స్థానిక తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదగిరి, గ్రామస్తులు పబ్బు యాదయ్య, చింతల రామకృష్ణ, బద్దం రాజేశ్, గరిసె జంగయ్య, ఎర్ర శంకరయ్య, నర్సింహ, లింగస్వామి, పెద్దిరెడ్డి యాదగిరి ఉన్నారు.

రెండేళ్లుగా పిల్లర్ గుంతల దశలోనే..

- రాంలింగంపల్లి పంచాయతీకి సొంత భవనం కరువు
- నిధులు మంజూరైనా పనులు చేసే వారేరీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రాంలింగంపల్లిలో గ్రామపంచాయతీ భవనం కలగానే మిగిలిపోయింది. మండలంలో నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీలైన రాంలింగంపల్లి, ధర్మారెడ్డిపల్లి, అంతమ్మగూడెం, సాయినగర్‌కు గత ప్రభుత్వం పక్కా భవనాల నిర్మాణానికి జాతీయ ఉపాధిహామీ పథకం కింద రూ. 20లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. రెండేళ్ల క్రితం పనులు ప్రారంభించగా రాంలింగంపల్లి గ్రామ పంచాయతీ మినహా మిగతా మూడు పంచాయతీ భవనాలు పూర్తయ్యాయి. కానీ రాంలింగంపల్లి భవనం మాత్రం రెండేళ్లుగా పిల్లర్ గుంతల దశలోనే నిలిచిపోయింది. అయితే, గ్రామపంచాయతీ పాలకవర్గం బాధ్యత తీసుకొని భవనాలను పూర్తి చేయాల్సి ఉండగా, పనులు మొదలుపెట్టి మధ్యలోనే చేతులెత్తేశారు. నిధులున్న పనులు చేసేవారు లేక సొంత



పిల్లర్‌గుంతల దశలోనే నిలిచిన పంచాయతీ భవన నిర్మాణ పనులు

భవనం కల నెరవేరకుండా పోయింది.

ఒక్క గదిలోనే..

2017లో కొత్తగా ఏర్పాటైన రాంలింగంపల్లి గ్రామ పంచాయతీకి సొంత భవనం లేక పోవడంతో అధికారులు అప్పటికప్పుడు అందుబాటులో ఉన్న యువజన సంఘ భవనంలో తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఒక్కటే గది ఉండటంతో అధికారులు, ప్రజలు కూర్చోవడానికి, ఇటు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందిగా మారింది. అంతేకాదు స్టోర్‌రూమ్ లేక గ్రామపంచాయతీకి సంబంధించి వీధిలైట్లు, వస్తువులు, ఇతర ఫర్నిచర్‌ను ఇక్కడే భద్రపర్చుతుండటంతో అరకొర వసతులతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం సర్పంచ్, ఎంపీటీసీల పదవీకాలం కూడా ముగిసింది. ప్రత్యేకాధికారులు వచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో భవనం పూర్తయ్యే అవకాశాలు సన్నగిల్లాయి.

పనుల్లో జాప్యం జరిగింది



చెరువు సమీపంలో కొత్త గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనుల కొరకు పిల్లర్ గుంతలు తీశారు. అయితే చెరువు సమీపంలో నీళ్ల ఉండటం, ఎన్నికల కోడ్ తదితర కారణాల వల్ల పనుల్లో జాప్యం జరిగింది. గత పాలకవర్గమే గ్రామపంచాయతీ నిర్మాణం పూర్తి చేయాలి. కానీ వారి పదవీకాలం ముగిసిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న గ్రామ ప్రత్యేకాధికారి, పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని పనులు ప్రారంభించేలా చూడాలి.

– వెంకటేశం, పీఆర్ ఏఈ, భూదాన్‌పోచంపల్లి

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

ఆలేరురూరల్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శనివారం ఆలేరు మండలంలోని గుండ్లగుడెం గ్రామంలో సీసీరోడ్లు, పాల సెంటర్ భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కంద్రాజు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అశోక్, శ్రీకాంత్, ఇపాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట: ఆలేరు నియోజకవర్గంలోని 40మంది లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య శనివారం యాదగిరిగుట్టలో సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎంఆర్‌ఎఫ్ పేద ప్రజలకు వరం లాంటిదని పేర్కొన్నారు. అంతకు ముందు మాజీ



చెక్కులు అందజేస్తున్న విప్ బీర్ల అయిలయ్య

ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ఆయా మండలాలు, పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.

జాబ్ కేలండర్ విడుదల చేయాలి

వలిగొండ : నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంటనే జాబ్ కేలండర్ విడుదల చేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు రంజిత్ రెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలో బీజేవైఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేవైఎం కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కోరారు. సమావేశంలో నాయకులు బుంగమట్ల మహేష్, రేగురి అమరేందర్, అమనగంటి శివ,హరీష్, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి అన్ని విధాలా అండగా ఉంటాం

చౌటుప్పల్ : రైతాంగానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. పంటల సాగుకే కాకుండా ఇతర రంగాల్లోని రైతులకు సైతం సేవలు అందిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం సింగిల్‌విండో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా మండలంలోని ఎస్.లింగోటం గ్రామానికి చెందిన రైతు ఆకుల రవికుమార్‌కు మంజూరైన పౌల్ట్రీఫాం రుణం రూ.12.50లక్షల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు దుబ్బాక శశిధర్‌రెడ్డి, దబ్బటి వెంకటేశ్, దొడ్డి శ్రీశైలం, దొడి బాలరాజు, గుండెబోయిన రూపమ్మమల్లమ్మ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బైరెడ్డి అశోక్ రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, వేముల భిక్షం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మోత్కూరు : జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా శనివారం మోత్కూరు రైతు సేవా సహకారం కార్యాలయం ఎదుట సహకార జెండాను ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జిట్ట లక్ష్మయ్య, సంఘం సీఈవో వరలక్ష్మి, సిబ్బంది నరహరి తదితరులు పాల్గొన్నారు.



రైతుకు చెక్కు అందజేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి

పీఏసీఎస్‌లో జెండా ఆవిష్కరణ

గుండాల : అంతర్జాతీయ వ్యవసాయ పరపతి సహకార సంఘం దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ లింగాల భిక్షం గౌడ్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఈవో నాగయ్య, డైరెక్టర్లు జంపాల కొమురయ్య, పొన్నగాని అంజయ్య, సిబ్బంది హన్మంతు, సోమయ్య, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిలో కడీల తొలగింపు



భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ జలకుమారి

సాక్షి ఎఫెక్ట్..

గుండాల : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తహసీల్దార్ జలకుమారి హెచ్చరించారు. మండల కేంద్రంలోని 903, 904 సర్వే నంబర్లలోని 'ప్రభుత్వ భూమి కబ్జా' అనే శీర్షికన ఇటీవల సాక్షిలో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. శనివారం కబ్జాకు గురైన భూమిని ఆమె పరిశీలించారు. భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నాటిస్తున్న కడీలను తొలగించారు. ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దులు నాటే వరకు ఎవరూ కడీలు నాట వద్దని చెప్పారు. ఆమె వెంట ఏఆర్ఐ నరేష్ తదితరులున్నారు.

సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలి

చౌటుప్పల్ : సేంద్రియ పద్ధతిలో పంటలు సాగు చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. సేంద్రియ పంటల సాగుతో పలుమార్లు రాష్ట్రస్థాయిలో ఉత్తమ రైతు అవార్డును పొందిన మండల పరిధిలోని పెద్దకొండూర్ గ్రామపంచాయితీ మధిర తమ్మలోనిబావి గ్రామానికి చెందిన వాకిటి రజితారెడ్డిని శనివారం ఘనంగా సన్మానించారు. సాగు పద్ధతులు అడిగి తెలుసుకొని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న కాలుష్యకరమైన వాతావరణంలో సేంద్రియ వ్యవసాయ విధానం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రకృతి సాగు విధానాన్ని మరింతగా విస్తరించాలని సూచించారు.



రైతు రజితారెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

రోడ్డు విస్తరణ అభినందనీయం

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూర్ రోడ్డును రెండు వరుసలుగా విస్తరించాలని నిర్ణయించడం అభినందనీయమని డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చొరవ తీసుకొని రోడ్డును ఇరు వైపులా 66ఫీట్లుగా విస్తరించాలని నిర్ణయించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.

ఘనంగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి

చౌటుప్పల్ : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా సెన్సార్‌బోర్డు మెంబర్ రమనగోని శంకర్, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, దాసోజు భిక్షమాచారి, పాలకూర్ల జంగయ్య, ఊదుగు వెంకటేశం, కాసుల వెంకటేశం, ఉబ్బు భిక్షపతి, కట్ట కృష్ణ, బోయ సంజీవ, రాధారపు సత్తయ్య, బత్తుల జనార్దన్, కడవేరు పాండుపాల్గొన్నారు.

రాజాపేట : ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు కోరారు. డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ పక్షోత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంలోని శివాలయంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు కాసోజు సంపత్, బిర్రు సురేష్, చిగుల్ల బీరయ్య, గొట్టిపాముల సాయికృష్ణ, ఎక్కలదేవి శ్రీహరి, సాధనబోయిన శంకర్, దిడ్డి సత్యనారాయణ, బచ్చలి సత్యం పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మాజీ కేంద్రమంత్రి శ్యామ ప్రసాద్ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కురాకుల వెంకన్న, సోమిరెడ్డి నర్సిరెడ్డి, మేకల ఇమ్మానియల్, కుమారస్వామి పాల్గొన్నారు.

మోటకొండూర్: శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతిని శనివారం మోటకొండూర్ మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ మండల అధ్యక్షుడు తండ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిర్ర రవీందర్, భూమండ్ల మాణిక్యం, ఆలేటి నాగరాజు, మల్ల అశోక్, భూమండ్ల సతీష్, శనిగరం ప్రదీప్, రేగు ఉపేందర్, మురళి ఉన్నారు.



చౌటుప్పల్‌లో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని బీజేపీ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అంకిరెడ్డి శ్రీను, రాజు, శ్రీనివాస్, శంకర్, కొరుటూరి మధు భాస్కర్, సందీప్, శ్రీకాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

మోత్కూరు : డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో శనివారం మోత్కూరులో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో గల క్రీడా ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో నాయకులు పోచం సోమయ్య, గుర్రం లక్ష్మినర్సింహ్మారెడ్డి, గుజ్జ సోమ నర్సయ్య, కె.నాగార్జున్‌రెడ్డి, ఏనుగు జితేందర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని మండల కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష కార్యదర్శులు చిమ్ముల రవీందర్ రెడ్డి, భీమారి రాజు ఈశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.



రామన్నపేట : మొక్క నాటుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్

ఆత్మకూరు(ఎం): ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం సందర్భంగా ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు లోడి మహేష్, లోడి వెంకటయ్య పాల్గొన్నారు.

ఆశయ సాధనకు కృషి చేయాలి

రామన్నపేట : శ్యామా ప్రసాద్ ముఖర్జీ ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పిలుపునిచ్చారు. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా శనివారం రామన్నపేటలోటాయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బస్టాండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లపు దుర్గయ్య నాయకులు నకిరేకంటి మొగులయ్య, మదూరి ప్రభాకర్‌రావు, తాటిపాముల శివక్రిష్ణ, బండ మధుకర్‌రెడ్డి, మిర్యాల రాజ్‌కుమార్, గంజి శ్రీనివాస్, పున్న రమేష్, చిక్క బాబురావు, జెల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని ధర్నా

భువనగిరిటౌన్ : అంగన్‌వాడీ ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిలువేరు రామకుమారి, ఉపేంద్ర, మురలమ్మ, పుష్పమ్మ, నిర్మలప్రకాష్, సరస్వతి, పూల బాయ్ ,అంజమ్మ, రోషమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన అంటే పోలీసులతో కొట్టించడమేనా..

- డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: ప్రజా పాలన అంటే పేదలను పోలీసులతో కొట్టించడమేనా అని డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్‌ఎస్ కార్యకర్త ఆకుల శేఖర్‌ను శనివారం ఆయన పరామర్శించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల ప్రోద్బలంతోనే శేఖర్‌ను పోలీసులు తీవ్రంగా కొట్టారన్నారు. శేఖర్‌ను కొట్టిన ఎస్ఐతో పాటు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రమేష్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడూ జరగలేదని అన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, నాయకులు పాపట్ల నరహరి, రాంరెడ్డి, గడ్డమీది రవీందర్‌గౌడ్, కోఆప్షన్ సభ్యుడు సయ్యద్‌బాబా, ఆరె యాదగిరిగౌడ్, మిట్ట వెంకటయ్య, వాసం రమేష్ తదితరులున్నారు.



ఆకుల శేఖర్‌ను పరామర్శిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

భూదాన్‌పోచంపల్లి : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాలులో పదోన్నతిపై వెళ్లిన మండలంలోని పెద్దగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు పాదూరి సురేందర్‌రెడ్డి వీడ్కోలు సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను మాజీ ఎంపీపీ మాద్గుల ప్రభాకర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌తో పాటు పీఆర్‌టీయూ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ నాయకులు నర్సింహారావు సోమరాజు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మన్నె పద్మారెడ్డి, నోముల మాధవరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమూద్ అలీ, గురునాథం, రమాదేవి, దానయ్య తదితరులు పాల్గొన్నారు.



సురేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు

మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్‌కు నివాళి

భువనగిరిటౌన్ : బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, దళిత సంఘాల నాయకులు నాగరం అంజయ్య,బట్టు రామచంద్రయ్య, బర్రె జహంగీర్, ఎనబోయిన ఆంజనేయులు, చింతల కృష్ణయ్య, సుదర్శన్ గ్యాస్ చిన్న, నల్ల కృష్ణ, బండారు రవివర్ధన్ ఉన్నారు. ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రత్నపురం బలరాం, దాసరి స్వామి, రమేష్, మేడికోటేష్, ఉన్నారు.

ఆత్మకూరు(ఎం): బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి మేడి శ్రీనువాస్, కుమ్మరికుంట్ల గణేష్, వస్తుపుల స్వామి, పంది రవీందర్ పాల్గొన్నారు.

రాజాపేట : బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని మండల కేంద్రంలో శనివారం నవభారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమలో నాయకులు రాంగాళ్ల శ్రీనివాస్, ఊట్కూరి అశోక్ గౌడ్, నెమిల మహేందర్ గౌడ్, చిగుళ్ల బీరయ్య, చల్మలపల్లి లక్ష్మణ్, కోయ జాన్, కోయ ఉపేందర్, రాంగాళ్ల బాబు, కోయ కనకయ్య పాల్గొన్నారు.

వలిగొండ : బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రామకృష్ణ, పల్లెర్ల రామచంద్రర్, సాయిని యాదగిరి, రాపోలు పవన్ కుమార్, దేవేందర్ పాల్గొన్నారు.




భువనగిరి: జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ కోరారు. శనివారం మోత్కూరులో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు కోమటి జనార్దన్ పాల్గొన్నారు.

గుండాల : బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు నత్తి కృష్ణ, రాజమల్లు, సోమనర్సయ్య, పాల్గొన్నారు.

బీబీనగర్: బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మండల కేంద్రంలో ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం, వివిధ దళిత సంఘాల నాయకులు సందిగారి బస్వయ్య, సంజీవరావు, పొట్ట నవీన్, జక్కి నగేష్, జంగయ్య, జంగారెడ్డి, అమరేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం): జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : బాబూ జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పోతగల్ల దానయ్య, కొమ్ము సంతోష్, కౌన్సిలర్ పెద్దల చక్రపాణి, చెరుకు నరేశ్, ఎర్ర పోచమ్మ, బాబు, చెరుకు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ రోడ్లు నిర్మించాలి

భువనగిరిటౌన్ : భువనగిరి పట్టణంలోని 32 వార్డులో సీసీ రోడ్లు నిర్మించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కోరారు. శనివారం సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా 32వార్డులో పర్యటించారు. కార్యక్రమంలో నాయకులు వల్దాస్ అంజయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, చింతల శివ, ఈర్ల రాహుల్, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం

చౌటుప్పల్ : బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ బీఆర్‌ఎస్‌వీ కార్యకర్తలు శనివారం పట్టణ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో ఆకాష్‌రెడ్డి, శివ, శ్రీకాంత్, మున్నా, నరేష్, ఫారస్, ఈశ్వర్, విజయ్, భువనేశ్వర్‌పాల్గొన్నారు.

ఉద్యమాలను ఆపలేరు

చౌటుప్పల్ : పోలీసులను అడ్డంపెట్టుకొని ఉద్యమాలను ఆపలేరని బీజేవైఎం మండల అధ్యక్షుడు పబ్బు వంశీగౌడ్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. బీజేపీకి, బీజేవైఎంకు ఉద్యమాలు, అరెస్టులు, జైళ్లు కొత్తేమికాదన్నారు. యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

పోరాటాలను ఉధృతం చేస్తాం

సంస్థాన్‌నారాయణపురం : అరెస్టులు, నిర్బంధాలను లెక్కచేయకుండా పోరాటాలను ఉధృతం చేస్తామని సంఘం జిల్లా అధికార ప్రతినిధి ఎలిజాల శ్రీను అన్నారు. ఈ మేరకు శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో ఉష్కాగుల గిరిబాబు, కట్కూరి శ్రీకాంత్, గూడూరు మంజునాథ్‌రెడ్డి, సాయి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నరసింహ

మోత్కూరు : బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మోత్కూరుకు చెందిన గడ్డం నర్సింహ నియామకమయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య చేతుల మీదుగా నర్సింహ నియామక పత్రాన్ని అందుకున్నారు.

పాము కాటుకు గురైన లైన్‌మన్

భువనగిరి క్రైం: విధి నిర్వహణలో ఉన్న విద్యుత్ లైన్‌మన్ పాము కాటుకు గురయ్యాడు. భువనగిరిలోని అర్బన్ కాలనీలో శనివారం లైన్‌మన్ విశ్వనాథ్ డీటీఆర్ ఫ్యూజ్ రెక్టిఫికేషన్ చేస్తున్న సమయంలో అతడిని పాము కాటు వేసింది. దీంతో అతడిని స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌కు తీసుకెళ్లారు. అతడి పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు సమాచారం.